తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవే..

విశ్వంభర, తెలంగాణ బ్యూరో:
ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం.. భద్రతకు రాష్ట్ర మంత్రి వర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశంలోనే ఆదర్శవంతమైన కొత్త పథకాలు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగిన మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగులకు పూర్తి భద్రత, భరోసా కల్పించేందుకు రెండు కొత్త పథకాలను ప్రారంభిస్తుంది. మొదటిది.. ఉద్యోగుల ప్రమాద బీమా పథకం .దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం రాష్ట్రంలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు అందరికి, పెన్షనర్లకు ప్రమాద బీమా పథకం అమలు చేస్తుంది. ఉద్యోగులు ఒక్క రూపాయి ప్రీమియం కూడా చెల్లించకుండా ఈ పథకాన్ని అమలు చేస్తుంది. మన ప్రభుత్వం తొలిసారిగా సింగరేణిలో, ట్రాన్స్ కోలో ఉద్యోగ వర్గాలకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. అక్కడ విజయవంతంగా అమలు చేసింది. ఇప్పుడు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు అందరికి ఈ పథకాన్ని ప్రారంభిస్తుంది.ఈ ప్రమాద బీమా అమలుతో ఒకవేళ ఎవరైనా ప్రమాదం లో మరణిస్తే రూ.1.2 కోట్లు ప్రమాద బీమా పరిహారం అందుతుంది.సహజ మరణానికి 60 ఏళ్ల వరకు ఉద్యోగులకు రూ.10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ వర్తిస్తుంది.
రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రభుత్వ కార్పొరేషన్లు. ప్రభుత్వ రంగ సంస్థల పరిధిలో 5 లక్షల 19 వేల మంది రెగ్యులర్ ఉద్యోగులున్నారు. వీరితో పాటు 2 లక్షల 38 వేల మంది పెన్షనర్లు ఉన్నారు. మొత్తం 7.57 లక్షల మందికి ఈ ప్రమాద బీమా వర్తిస్తుంది.అటు ఉద్యోగులు, ఇటు ప్రభుత్వంపై ఎలాంటి భారం లేకుండా బ్యాంకర్ల ద్వారా బీమా అమలు చేయాలని రాష్ట్ర కేబినేట్ నిర్ణయించింది.
2. ఉద్యోగులకు రెండో శుభవార్త.. క్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్. దీర్ఘకాలికంగా ప్రభుత్వ ఉద్యోగుల ఎదురుచూస్తున్న మరో కోరికను రాష్ట్ర కేబినెట్ సోమవారం నెరవేర్చింది.ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు క్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది.3 లక్షల 56 వేల మంది ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగులతో పాటు 2.88 లక్షల మంది పెన్షనర్లు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులు మొత్తం 17.07 లక్షల మందికి ఈ పథకం వర్తిస్తుంది.ఇకపై ప్రభుత్వ ఉద్యోగులు ఆసుపత్రుల్లో ఒక్క రూపాయి చెల్లించకుండానే వైద్య చికిత్సలు అందుతాయి.అన్ని ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు 652 ఎంప్యానెల్ ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఈ పథకం వర్తిస్తుంది. దీనిపై మొత్తం 1998 వైద్య చికిత్సలు అందిస్తారు.
ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ ఎంప్లాయీ కార్డ్ అందిస్తారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు ఈ ఉచిత నాణ్యమైన వైద్యం అందించాలని కేబినెట్ నిర్ణయించింది.ఈ పథకానికి ప్రభుత్వ ఉద్యోగులు తమ బేసిక్ పే నుంచి 1.5 శాతం తమ వాటాగా చెల్లిస్తారు. అంతే సమాన వాటాను ప్రభుత్వం మ్యాచింగ్ వాటా చెల్లిస్తుంది.ఏడాదికి ఉద్యోగులు రూ. 528 కోట్లు తమ వాటాగా చెల్లిస్తే.. ప్రభుత్వం కూడా రూ. 528 కోట్లు వాటా చెల్లిస్తుంది. మొ త్తం రూ.1056 కోట్ల తో క్యాష్ లెస్ ఎంప్లాయి హెల్త్ స్కీమ్ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడిఉంటుంది.ఉద్యోగుల ఆరోగ్యం,సంక్షేమం.కుటుంబ భద్రతకు ప్రభుత్వంప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు పూర్తి స్థాయిలో భరోసా, నమ్మకం కల్పిస్తుందనడానికి ఈ పథకాలు నిదర్శనమని కేబినెట్ మొత్తం హర్షం వ్యక్తం చేసింది.
3. రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ హాస్పిటళ్లలో మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్‌గా మార్చాలని నిర్ణయించింది. డీఎస్‌హెచ్ బిల్లు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. దీంతోఇన్నాళ్లు అటానమస్ వ్యవస్థగాఉన్న టీవీవీపీకి, పూర్తిస్థాయి ప్రభుత్వవిభాగహోదా లభిస్తుంది. నిధుల కేటాయింపులో ప్రాధాన్యం పెరుగుతుంది. సర్జికల్స్, మెడిసిన్స్ కొనుగోలు వేగంగా జరుగుతుంది. డాక్టర్లు, సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడంతో వైద్య సేవలు మెరుగుపడుతాయి.
4. వైద్య ఆరోగ్య శాఖలో కీలక సంస్కరణలు చేపట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రంలో వివిధ విభాగాల పరిధిలో ఉన్న అన్ని ఆసుపత్రుల నిర్వహణ సమర్థవంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని చర్చించింది. అవసరమైన కొత్త విధానాలపై అధ్యయనం చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా గారి ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.ప్రభుత్వ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయ, డాక్టర్ శ్రీనాథ్ రెడ్డిని కమిటీలో నియమించి వారి సలహాలు సూచనలు తీసుకుంటారు. ఆసుపత్రుల నిర్వహణను పకడ్బందీగా చేపట్టేందుకు హాస్పిటళ్లలో మెడికల్ సర్వీసెస్సు, అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ వేరుగా విభజించే ప్రత్యామ్నాయాలను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి గారు సూచించారు.
5. హెచ్ఎండిఎ విస్తరణలో భాగంగా మరో నాలుగు గ్రామాలను హెచ్ఎండిఎ పరిధిలో చేర్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వికారాబాద్ జిల్లాలోని నవాబ్ పేట్ మండలంలోని చిట్టిగూడ, యావపూర్, మోమిన్ పేట మండలం టేకులపల్లి, ఎంకతాల గ్రామాలను హెచ్ఎండిఎ పరిధిలో చేర్చారు.
6. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కాంప్రెహెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రామ్ చేపట్టేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు ఫేస్ 1 లో ఉన్న 744 కిలోమీటర్లకు అదనంగా 300 కిలోమీటర్ల రోడ్లను ఫేస్ 2లో అభివృద్ధి. మెయింటెనెన్సు చేస్తారు. రూ. 3145 కోట్ల జీ హెచ్ ఎంసీ నిధులతో ఈ ప్రాజెక్ట్ చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
7. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోమంజీరా వాటర్ సప్లై స్కీమ్ ఫేస్ 1, ఫేస్ 2 ఆధునీకరణ ప్రాజెక్ట్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. హైదరాబాద్ జల మండలి ప్రతిపాదనల మేరకు రూ. 722 కోట్ల తో ఈ ప్రాజెక్ట్ పనులకు నిర్ణయం తీసుకుంది. రూ. 282 కోట్లతో ఉస్మాన్ సాగర్ మంచి నీటి పైప్‌లైన్ ఆధునీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది.కాలం చెల్లినపైపులు. పంప్‌హౌస్ల కారణంగా దాదాపు 30 శాతం నీటి సరఫరాలో నష్టం వాటిల్లుతోంది. ఇప్పుడున్న ప్రాజెక్టు ఆధునీకరిస్తే ఈ పరిస్థితి ఆదిగమించటంతో పాటు హైదరాబాద్ సిటీలో నీటి సరఫరా మెరుగు పడుతుంది.
8. హైదరాబాద్ మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతమున్న 69 కిలోమీటర్ల మెట్రో వ్యవస్థను ఎల్ అండ్ టీ కంపెనీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. వెంటనే అందుకు అవసరమైన చర్యలు ప్రారంభించాలని

నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో రైల్ స్వాధీనం, సాధ్యాసాధ్యాలపై ఇప్పటికే ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. కేబినేట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినేట్ సుదీర్ఘంగా చర్చించింది. అవసరమైతే రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోనూ ఈ అంశంపై చర్చించాలని నిర్ణయం తీసుకుంది. మెట్రో ఫేజ్ 2 విస్తరణ పనులను వేగంగా ప్రారంభించాలని మంత్రివర్గం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ వెంచర్లో చేపట్టే ఫేజ్-2 విస్తరణకు మొత్తం మెట్రో నెట్‌వర్క్ ఒకే సంస్థ ఆధ్వర్యంలో ఉండాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. మెట్రో ఫేజ్ 1 నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ మెట్రో ఫేజ్-2 విస్తరణ చేపట్టేందుకు విముఖత ప్రదర్శించింది. సిటీలో పెరుగుతున్న ట్రాఫిక్, మెట్రో విస్తరించాల్సిన అవసరాల దృష్ట్యా ప్రభుత్వం మెట్రో ఫేజ్ 1ను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకోవటం అనివార్యమైంది. రుణబారం సహా మొత్తం రూ.15 వేల కోట్లకు ప్రభుత్వం ఎల్ అండ్ టీకి చెల్లించి ఫేజ్ 1 ప్రాజెక్టు స్వాధీనం చేసుకోవాల్సి ఉంటుందని సబ్ కమిటీ తమ నివేదికను కేబినెట్ ముందుంచింది. ప్రస్తుతం మెట్రో ఆస్తుల విలువ దాదాపు రూ.19 వేల కోట్ల నుంచి రూ.22 వేల కోట్ల వరకు ఉంటుందని అంచనా వేసింది. దాదాపు 22 శాతం తగ్గింపు ధరకు ప్రభుత్వ మెట్రో ఫేజ్ 1 ను సొంతం చేసుకుంటుంది. ఫేజ్-2 ఎలో భాగంగా 5 కొత్త కారిడార్లలో 76.4 కిలోమీటర్లు, ఫేజ్-2 బిలో 3 కారిడార్లలో 86.1 కి.మీ.ల మెట్రో విస్తరణ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి పంపించింది. ఈ నిర్ణయంతో మెట్రో విస్తరణ వేగవంతమవనుంది.
9. రంగారెడ్డి జిల్లా కోహెడలో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్, ఫుడ్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు అవసరమైన 223.09 ఎకరాల భూమిని టిజిఐఐసి బదలాయించాలని నిర్ణయం తీసుకుంది. టీజీ హౌసింగ్ బోర్డు ఆధీనంలో ఉన్న 239 ఎకరాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన పండ్ల మార్కెట్ ఏర్పాటుకు వ్యవసాయ మార్కెటింగ్ విభాగానికి రాష్ట్ర క్యాబినెట్ కేటాయించింది.మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం గుమ్మడూరులో జేఎన్టీయూ అధ్వర్యంలోని ఇంజనీరింగ్ కాలేజీకి 70 ఎకరాలు, శాతవాహన యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణానికి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్‌లో 36 ఎకరాలను కేటాయించింది.
నల్గొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, మెదక్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్ జిల్లాల్లో 21 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణానికి భూములు కేటాయించింది. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలకు అవసరమైన 42 ఎకరాలను రక్షణ శాఖ (డిఫెన్స్ ల్యాండ్) నుంచి తీసుకున్నందున జునఖుశ్రీ ఖుశ్రీబవ శీట శ్రీఖఅ (సమాన విలువైన భూములు) కింద రక్షణ శాఖకు కాప్రా మండలంలో 153 ఎకరాలు కేటాయించేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. భద్రాచలంలో గ్రీన్‌ఫీల్డ్ మినీ స్టేడియం నిర్మాణానికి 5 ఎకరాల భూమిని రాష్ట్ర క్యాబినెట్ కేటాయించింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రం నిర్మాణానికి ఖమ్మం అర్బన్ మండలం ధంసలాపురం గ్రామంలో 20 ఎకరాలు కేటాయించింది. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణానికి 3 ఎకరాల 12 గుంటలను దేవాదాయ శాఖకు కేటాయించింది. హెచ్ఎండిఎ పరిధిలోని నియోపోలీస్ పరిసర ప్రాంతాల్లో నీటి సరఫరాకు సంబంధించి మౌలిక వసతుల కల్పనకు గండిపేట మండలం కోకాపేటలో శారద పీఠానికి చెందిన స్థలాన్ని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ అండ్ సీవరేజీ బోర్డుకు కేటాయించడంతో పాటు శారద పీఠానికి ప్రత్యామ్నాయ స్థలం కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.
10. క్యూర్ ఏరియాలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల దగ్గర నిర్మించిన షాప్స్ వేలం వేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనన్ని ఎక్కువ నిధులను రాబట్టుకోవడానికి ప్రయత్నించాలని చర్చించింది.
11. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా 300 మెగావాట్ల విద్యుత్తు వినియోగించే డేటా సెంటర్లకు రెన్యుబుల్ ఎనర్జీ డిస్ట్రిబ్యూషన్ లైసెన్స్ ఇచ్చేందుకు కేబినేట్ ఆమోదించింది.కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన జన గణన 2027ను చేపట్టేందుకు రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై మంత్రివర్గం చర్చించింది.నిర్ణిత షెడ్యూల్ ప్రకారం తొలి విడత జరిగే ఇండ్ల గణన (హౌజ్ లిస్టింగ్ ఆపరేషన్) రాష్ట్రంలో మే 11వ తేదీన ప్రారంభించి జూన్ 9 వరకు చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. హౌజ్ లిస్టింగ్ కు కేంద్రం నిర్దేశించిన 34 ప్రశ్నల నమూనాను వివరించారు. రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జన గణన ప్రక్రియలో పాలుపంచుకుంటారు. రెండో దశ జన గణన ప్రక్రియ వచ్చే ఏడాది 2027 ఫిబ్రవరి లో చేపడుతారు.

పారదర్శక పాలన అందించాలి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

విశ్వంభర,నిజామాబాద్: కామారెడ్డి పట్టణ ప్రజలకు పారదర్శకపాలనఅందించాలని కొత్తగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ ఛైర్?పర్సన్ ఇప్ప ఉమా రాణికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్అలీ సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నూతన ఛైర్?పర్సన్?గా ఎన్నికైన ఇప్ప ఉమారాణి బాధ్యతలు స్వీకరించారు. ఎంపీ సురేష్ షెట్కార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్?కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కామారెడ్డి మున్సిపాలిటీలో లక్షకు పైగా ఓటర్లు పెరిగారని, రాబోయే ఐదేళ్లలో కామారెడ్డి మున్సిపల్ కార్పొరేషన్ కాబోతుందన్నారు. కామారెడ్డి ప్రజలు తమపై నమ్మకంతో గెలిపించారని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ముందుకువెళ్తూ కామారెడ్డి పట్టణాన్ని అభివృద్ధి చేయాలని ఛైర్ పర్సన్?కు సూచించారు. వచ్చే వేసవిలో పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కామారెడ్డికి ఎలాంటి నిధులు కొరత లేకుండా సీఎంతో మాట్లాడి అన్ని సమస్యలు పరిష్కారం చేయడానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని షబ్బీర్? అలీ హామీ ఇచ్చారు. ఎంపీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున నిధులకు కొరత లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం

విశ్వంభర, సిద్దిపేట: నిరంతరం విధులతో ఒత్తిడికి గురయ్యే పోలీస్ సిబ్బందికి క్రీడలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని సీపీ రష్మీ పెరుమాళ్ అన్నారు. క్రీడలు సిబ్బందిలో స్ఫూర్తిని నింపుతాయని, మైదానంలో ఆడే శారీరక క్రీడలు ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయని చెప్పారు. కమిషనరేట్ లోని పెరేడ్ మైదానంలో పోలీస్ వార్షిక క్రీడా పోటీలను సీపీ రష్మీ సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం ప్రసంగించారు. అధికారులు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు ఆకర్షితులు కావొద్దని సూచించారు. క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షిస్తూ, క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇటీవల జరిగిన రాష్ట్ర పోలీస్ క్రీడల్లో సిద్దిపేట పోలీసులు అద్భుత ప్రతిభ కనబరిచారని కమిషనర్ ప్రశంసించారు. పోటీల్లో 3 బంగారు, 2 వెండి, 7కాంస్య, మొత్తం 12 పతకాలను సాధించి కమిషనరేట్ కీర్తిని రాష్ట్ర స్థాయిలో చాటిన విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, అదనపు డీసీపీ ఎఆర్ సుభాష్ చంద్రబోస్, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం చేపట్టాలని వినతి

విశ్వంభర, నాగారం: ఆఫీసులు అన్నినాగారం గ్రామంలోనే నిర్మాణం చేపట్టాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జేఏసీ, యువజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సూర్యాపేటజిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ నాయకులు పాల్గొన్నారు. మండల నాయకులు చిప్పలపల్లి నాగార్జున మాట్లాడుతూ నాగారం రెవెన్యూ శివారులో సర్వేనెంబర్.172,176,45,428 లలో ప్రభుత్వ భూమి కలదని, దాతలు సర్వే నెంబర్లు; 441,49,184 స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. సర్వేయర్ వచ్చి సర్వే చేసి ఎంపీడీవో, ఎమ్మార్వో, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి కావలసిన స్థలాన్ని సేకరించి వెంటనే నిర్మాణ పనులను చేపట్టాలని కోరారు. .కలెక్టర్ స్పందిస్తూ నాగారం రెవెన్యూ శివారులోనే మండల కార్యాలయాలు నిర్మాణం చేపడతామని అన్నారు. ఈకార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు విజయ రామరాజు, మండల నాయకుడు చిప్పలపల్లి నాగార్జున, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దేవరకొండ మురళి,శ్రీకృష్ణ యువజన సంఘం నాయకులు కన్నబోయిన లింగరాజు యాదవ్, గీతాం జలి యువజన సంఘం నాయకులు అనంతల సోమేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు చిప్పలపల్లి పండు,నవతరం యువజన సంఘం నాయకులు పవన్, శివకుమార్ ,క్లింటన్, క్రాంతి యువజన సంఘం నాయకులు చిప్పలపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి కల్యాణానికి ఏర్పాట్లు

విశ్వంభర, భద్రాచలం:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పుణ్యక్షేత్రంలో వచ్చే నెల 27, 28 తేదీలలో జరగనున్న శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం, పట్టాభిషేకం మహోత్సవాల కోసం సిద్ధమవుతోంది. లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో మహోత్సవాల నిర్వహణపై జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపడుతోంది. ఏర్పాట్ల పురోగతిని మీక్షించేందుకు ఈ నెల 24న మధ్యాహ్నం 3 గంటలకు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో వెల్లడించారు. వివిధ శాఖల సమన్వయంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

గ్రంథాలయం ఏర్పాటుకు వినతి

విశ్వంభర, నాగారం: నాగారం మండల కేంద్రంలోని ఫణిగిరి గ్రామపంచాయతీలో గ్రంథాలయం ఏర్పాటు కోసం సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్‌కు సోమవారం ఫణిగిరి గ్రామ సమగ్ర అభివృద్ధి వేదిక ఎన్జీవో అధ్యక్షులు, ఫణిగిరి గ్రామ మాజీ సర్పంచ్ గట్టు నర్సింహారావు వినతి పత్రం అందజేశారు. గ్రామానికి గ్రంథాలయం ఏర్పాటు కోసం ర్యాక్స్, ఫర్నిచర్, బుక్స్, మంజూరు కోసం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫణిగిరి గ్రామ సమగ్ర అభివృద్ధి వేదిక కార్యదర్శి మాజీ ఉపసర్పంచ్ ఎర్ర నరేష్,మాజీ వార్డ్ మెంబర్ కడారి పద్మయ్య, యూత్ నాయకులు ఎర్ర అజయ్,ఎర్ర మధు,తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య ప్రముఖుల వివరాలు పంపించాలి

విశ్వంభర, హైదరాబాద్:
ఆర్య వైశ్య సమాజానికి చెందిన రాజకీయ ప్రముఖులు,మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ వైస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు ,సర్పంచులు,అలాగే వివిధ రంగాలలో సేవ చేస్తున్న వైశ్య ప్రముఖులు వారి పూర్తి వివరాలను పంపించాలని, ఆర్య వైశ్యులను మరింత ప్రోత్సహించేందుకు, వారి సేవలను గుర్తించి ఘనంగా సత్కరించేందుకు పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు శిల్పా ఆర్ట్ క్రియేషన్స్ కాపర్తి ప్రకాశ్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత ప్రముఖులు, వారి ప్రతినిధులు వారి వివరాలను అందించాలని కోరారు. పూర్తి వివరాలకు కాపర్తి ప్రకాశ్ సెల్: 9347057740కు సంప్రదించాలన్నారు.

గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

విశ్వంభర, నాగారం: సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం జిల్లానాగారం మండల పరిధిలోని పనూరు గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రామ పంచాయతీ భవనాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రజలకు అంకితం చేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, వేగం పెరగడానికి గ్రామ పంచాయతీ భవ నం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవ సరమైన మౌలిక వసతులు అందించేందుకు నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామ ప్రజలు అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మందుల సామేలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోతహసీల్దార్ హరికిశోర్ శర్మ, బాబురావు, ఎంపీడీవో భీమ్ సింగ్, మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య, ఆకుల బుచ్చిబాబు, అంజయ్య, సర్పంచ్ కమటం సునీతా శ్రీనివాస్, బుక్క శ్రీను, మంజుల, పంది శ్రీను, వెంకటాబిక్షం, భయ్యం వెంకన్న, ఎలమకంటి సోమయ్య, వలి, ఉపసర్పంచ్ గోపి,. గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటయ్య, కార్యదర్శి బాబా , తదితరులు పాల్గొన్నారు.

పసికందును చంపిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశ్వంభర, ఆత్మకూరు: నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరగ్రామంలో గత మూడు రోజుల క్రితం శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక కుటుంబం స్వామివారి దర్శనార్థం టిక్కెట్ లేకుండా గుడిలోకి ప్రవేశించారని, గ్రామ సర్పంచ్ తో పాటు కొంతమంది కులంపేరుతో దూషిస్తూ విచక్షణ రహితంగా దాడి చేసి రెండు నెలల పసిపాపని చంపారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెళ్ళరమేష్ మాదిగ అన్నారు. హత్య చేసిన వారిని ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించా లని ఆయన డిమాండ్ చేశారు.

చరవాణి అందజేత

విశ్వంభర,ఆత్మకూరు:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో కాల్వపల్లి గ్రామానికి చెందిన పసునూరి సంధ్య 15 రోజుల కింద ఆత్మకూరు(ఎం) బస్టాప్ వద్ద ఫోన్ పోగొట్టుకుంది. ఆత్మకూరు(ఎం) పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. సీఐ హనుమంతు ఎంక్వయిరీ చేశారు. సోమవారం సంధ్యకు సెల్ ఫోన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

విద్యా